ప్రకాశం జిల్లా                                                                                    తేది:24.08.2022

ఈరోజు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ వైయస్ రాజ శేఖర్ రెడ్డి మరియు దర్శి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ శ్రీ బూచేపల్లి సుబ్బారెడ్డి గార్ల విగ్రహాల ఆవిష్కరణకు జిల్లాలోని చీమకుర్తికి విచ్చేయుచున్న సందర్భంగా భద్రత ఏర్పాటులను గుంటూరు రేంజ్ డీ.ఐ.జీ శ్రీ డాక్టర్ సి.యం.త్రివిక్రమ్ వర్మ, ఐపిఎస్., గారు మరియు జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, ఐపియస్., గారు స్వయంగా పరిశీలించారు.

గుంటూరు రేంజ్ డీ.ఐ.జీ గారు మరియు ఎస్పీ గారు హెలిప్యాడ్ ప్రాంతాన్ని, హెలిప్యాడ్ నిర్మాణం చుట్టూ నిర్మించిన బారికేడ్ల, సియం కాన్వాయ్, విగ్రహాల ఆవిష్కరణ ప్రాంతం, ముఖ్యమంత్రి గారు ప్రసంగించే సభా వేదిక, ప్రజలు లోపలకి వచ్చే ప్రవేశ మార్గమును *VIP* ల వాహనాల పార్కింగ్ స్థలమును పరిశీలించి అధికారులకు మరియు సిబ్బందికి పలుసూచనలు తెలియజేశారు.

మీటింగు స్థలంలో అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియంత్రణ మరియు ట్రాఫిక్ మళ్లింపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వి.ఐ.పి కన్వాయ్ వచ్చేసమయంలో అప్రమత్తంగా ఉండాలని గుంటూరు డి.ఐ.జి. గారు సూచించారు.









